## గొప్పవారితో గుసగుసలు

# తిమ్మన, ధూర్జటి

### క్రీ॥ శే॥ శ్రీ వారణాసి శ్రీనివాసరావు

[హంపీలో సీతా సరోవరానికి హనుమంతుడి గుహకు మధ్య నున్న చెట్టామీద కూర్చుని తిమ్మన, ధూర్జటి మాట్లాడు తుంటారు. నేను సరోవరంలో కాళ్లూ చేతులూ కడుక్కుని వచ్చేటప్పటి కీ సంభాషణ జరుగు తూంటుంది.]

ధూర్జటి : ...వచ్చేటప్పటి కేమిటి మిమ్మల్ని వాండ్లడుగుతూంది?

తిమ్మన : నా గ్రంథంలో నొక పద్యాన్ని విమర్శిస్తున్నారు.

ధూ : నిన్న మిమ్మల్ని విమర్శించారూ! ఈ రో జితని ఉపాసన మంత్రం వినుపించే టప్పటికి నా వెంట బడ్డారు! నా కావ్యంలో పద్యాన్ని పుచ్చుకొని—

(నన్ను) కూర్చోవోయ్—

ఎకడ మారంభించారు. దండు మనుషులులా లాగున్నారు!

తి : నెమ్మదిగా నంటా వేం? మహా చెడ్డ వాళ్లు. నన్నంటారూ, "ఏ మండీ,

‘ ఎల దేటు ల్దమవాల్గు కన్గవలపై
నిండీ వరభ్రాంతిచే
మెలగన్ జేరల గప్పుకో నలవి కా
మిన్ జీదరం జెంది ని
చ్చలు గాంక్షించిరి నిర్నిమేష జలజా
స్యల్ మానుషత్వంబు, న
య్యలిభీతిన్ ముకుళీ కృతాక్షియగు స
త్యా కాంత నీక్షించుచున్’

అని వర్ణిస్తిరే! ఏ మని వర్ణించారండీ అట్లా? చేరల్తో కప్పుకోలేనంత చాటల్లా గున్నాయండీ మా కండ్లూ? మానుషత్వాన్ని ‘నిచ్చలు గాంక్షించిరి’ అండానికి మే మెప్పడూ పనీ పాటా లేకుండా పూలోటల్లో తిరుగుతూంటామా, ఋమ్మెదల్ను తోలుకోలేక ఆ కోర్కె కోరడానికి!" అని నలుగురో, ఐదుగురో వచ్చి ఒకటే గోలగా ఆరంభించారు.

ధూ : నన్నూ అట్లాగే కాళహస్తి మహాత్మ్యంలో—

"పరిచిత బంధనైపుణి న
పారకళానుభవప్రసక్తి నా
దరప వివేక సంపద స
దా శుకవాక్య సుధానుభూతి మో
హరహితవృత్తి బ్రస్ఫురద
నంగరహస్య విచారబుద్ధి న
ప్పురమున గామినీజనులు
పొల్తురు యోగిజనంబు పోలికన్"

అన్న పద్యాన్ని వచ్చిన యెనమండుగు రప్సరసలు ఒకటే రొదగా "ఏ మండీ ధూర్జటి గారూ, పదాల గారడీ చాతనైనా నా పట్టంలో కామినీజనం యోగిజనంలా గుంటారని శ్లేషించడం! దాన్లో అందమేమిటి? మీ మాయ బుద్ధిని వేదాంతంతో కప్పదామనా, నేర్చుకు పోయినా"రని బుగ్గలు పొడవడ మారంభించే టప్పటికి తడి మంత్రాహ్వన మొస్తే దులుపుకొచ్చా. తాతగారూ, ఇతడు కాళ్లూ చేతులూ సద్దునీకో కుండా తొందర పెడ్తా డేమిటండీ? చక్కని పట్టులోనుంచి లేవదీశాడు.

నే : (ధూర్జటితో) మీ కక్కడకూడా భూలోకంలో లాగే చక్కని కాలక్షేప ముందన్నమాట!

ధూ : అంటున్నావోయ్ అను! కృష్ణరాయ లంటేనే మాకు లెక్కలేక పోయింది.

నే : రాయలే, రాయలవార్ని!

ధూ : మీ కంతా యిష్టమైతే అతని విగ్రహం చెక్కించుకొని పూజ్జేయండి. మాకేం లెక్కలా.

నే : ఎంత గర్వమండీ మీకు?

ధూ : గర్వమేమిటి? అట్లాటివాళ్ల నుద్దేశించే ‘అల్పుల్ మత్తులై యేల చచ్చెదరో’ రాజుల మంచు నక్కటకటా! శ్రీ కాళహస్తీశ్వరా! అన్నాం తాతగారూ.

నే : తిమ్మన్నగార్ని తాతగా రన్నారేం పెద్దనగా రుండగా?

ధూ : ఏమిటీ, పెద్దనగా రుండగానా? ఆయన పెట్టుతాతా, యీయన పుట్టుతాతా.

నే : నా కర్థం కాలా?

ధూ : ఈయన తాతరికం పుటకతో వచ్చింది, సహజమైంది; ఆయన తాతరిక మెవడో డ్రైపెనే వచ్చింది. కృష్ణరాయ డేదో అంటే వచ్చింది. వైష్ణవాభిమానంచేత మధ్య వైష్ణవుడి కొక బిరుదుకూడాను!

నే : అదేమిటండీ మధ్య వైష్ణవుడు!

ధూ : కా కేమిటి వైష్ణవ కుటుంబంలో పుట్టాడా? మధ్యనా మతాన్ని స్వీకరించాడు రాజు కిష్ట మని. అట్లాటప్పు డేమౌతాడు మధ్య వైష్ణవుడు కాక?

తి : కావచ్చు గాని, ఆ బిరుదుకు తగ డంటారా పెద్దన?

ధూ : ఇంతకూ నా అభిప్రాయ మెవరిగ్గావాల? ఆ కాలంవాండ్లంతా బ్రహ్మరథంపడ్తే, ఈ కాలంవాండ్లంతా ఆహాటే, పాడితే!

తి : అల్లా అనకోయ్, ఆయన సకలవిధములా సమర్థుడూ! ఆ ప్రభు వింగితజ్ఞుడూ, పండితుడూ!

ధూ : ఊఁ మీ రట్లా గనం దెప్పుడూ? ఆ ఆముక్తమాల్యదన సభలో చదివి న్నా నైనా నా పక్షం బలికారా, రాయలంది మహా బాగుం దని బుర్రూపారు కాని! ఒక్క రామకృష్ణుడు మటుకు నాతోబాటు మొగం ముడిబెట్టాడు.

నే : ఆయనా చివరకు వైష్ణవం బుచ్చుకున్నాడుగా?

ధూ : ఆ, వాడొక మధ్యవైష్ణవుడు! ఈయన, సూరన్న, నేనూ నామాలకు నామాలు పెట్టాంగాని, మిగతా వాండ్లంతా పంగనామా లెట్టినవాండ్లే!

నే : విష్ణుచిత్తీయం చదివిన రోజున నేమైం దేమిటండీ!

ధూ : ఏమో అయింది. వార్నడుగు; నా కదిమంట.

నే : తాతగారూ, ఏమైం దేమిటండీ.

తి : (గొంతు సవరించుకొని) మా ప్రభువుకు వైష్ణవ మంటే అభిమానం. అ దొక్కొకసారి స్మార్తులకు దుర్భరంగా వుండేది. ఒక దినమొక వైష్ణవు డొచ్చాడు. ఆ నాడు రాయలవారు మహాసభ చేసి విశిష్టాద్వైతమత చర్చ సాగించారు. డిండిమభట్టుమనుమ డద్వైత మతాన్ని గురించి వాదించడానికి కుదిర్చారు. రాయలు మధ్యస్థంగా వుండి-చివరకు వైష్ణవుడే గెల్చా డన్నారు. అది అన్యాయ మని మా ధూర్జటికి తోచి—

ధూ: ఒళ్లు మండిపోతె బైటికొచ్చి యెదటున్న పాముకోళ్లు, పల్లకీ యేదీ కనుపించలానాకు: అరుగ్గూడా కాలికి తగిలింది. అదంతా తెలిసిన కృష్ణరాయడు తన గ్రంథంలో నా పట్టు వచ్చినప్పుడు ఆవాళ నా తత్తరంతా పూసగుచ్చినట్లు కూర్చాడోయ్.

తి: ధూర్జటీ, నీకు తొందరా, కోపం ఎక్కువ గాని కవి కల్పించిన దృశ్యాల్లో రసవంతమైన దాన్ని జ్ఞాపక ముంచుకొని వ్రాయడం తప్పా! ఆ సందర్భంలో తోచే తత్తర్ను నీవుమటు కెట్లా వర్ణిస్తావు. అట్లా వర్ణించక! ఎందుకో యింకా దాన్ని పురస్కరించుకుని మాట్లాడ్తావ్! అదిజరిగి యెన్నాళ్లైంది. యేం కథ!

ధూ : ఏమో తాతా, నా కెప్పుడూ అట్లాగుంటుంది, నా కర్మం నన్నేం జేయ మన్నారు?

నే : (విషయం మారిస్తే బాగుండునని) తమది కాళహస్తండీ? ఏదీ నెల్లూరు దగ్గర కాళహస్తేనో!

ధూ : ఔను. ఇంకొక కాళహస్తెక్కడుంది?

నే: అబ్బా. మీవూళ్లో నంత దోమ లేమండీ?

ధూ: ఇదుగో, ఇట్లాటి పిచ్చిప్రశ్న లేయడానికా మమ్మల్ని చక్కని రసవంతమైన పట్టులోంచి దిగలాక్కొచ్చింది? మీకు రైళ్లూ బొయిళ్లూవున్నాయి గాబోలు, ఈ కాలంలో. ఎక్కిపోయి చూచి పరిశోధించి కనుక్కో!

నే: ఎంత తొందరా కోపమండీ మీకు తాతగా రన్నట్లూ! ఊరివారుగదా అని అడిగితే తప్పాండీ?

ధూ: ఏమి టీ సంతా! మా కాలంలో ఒక్కదో ముండేదికాదు. మీ రంతా యేమి టేమిటో నవనాగరకులుగా, ఆ నాగరకతతో వచ్చాయా వెధవదోమలు.

నే : ఎందుకనండీ?

ధూ: ఎందుకో—ఇదో చూడూ? మీ కాలంలో పరిశోధ నొక తెగులైంది. ప్రతిదానికి పరిశోధనే. ఇదెందుకూ అదెందుకూ,అని గోలెత్తి డబ్బు తగలేసి పరిశోధించడమే గాని ఒక్క చెడు విషయాన్నీ నిర్మూలం చేసిందిలేదు. ఒకొక్క సారి ఒక చెరువు నాపబోయి, మరొక చెరువును దెచ్చి పెడ్తారు. ఎందు కీ అపరిపూర్ణ ప్రజ్ఞోన్మాదం? ఇంతటాపి, కావలసిం దడుగు.

నే: చిత్తం. తాతగారూ, తమది గన్నవరమా?

తి: ఔ న్నాయనా?

నే : ఏది, మేమంతా అనుకునే దొంగల గన్నవర మేనా?

తి : నాకు తెలీదు. విజయవాడ దగ్గరున్న గన్నవరం.

నే : అంటే, తమకాలంలో దాని కా పే ర్లేదన్నమాట. సరే—తమరు శ్రీ కృష్ణరాయల వారి కిచ్చిన ఓఢ్రరాజు కుమార్తెగారితో హరణ మొచ్చారా విజయనగరానికి?

తి : ఔను.

నే : భర్తగారికి వారికి సరిపడలే దని, అందుకని వారు విడిపోయి కంభంలో నేదో కోట గట్టుకుని వుండేవా రనీ...యింకా యేదో యేదో చెప్పుకుంటారే తమరుగూడా వార్తో వెళ్లకుండా విజయనగరంలోనే వుండిపొయ్యారేం?

తి : నీవు విన్నవిషయం నిజమే. మా అమ్మాయిగారిమీద రాయలవారికి కోప మొచ్చి, అట్లా జరిగిందని తెలియగానే నేను పారిజాతాపహరణం గూర్చి శ్రీ వారి కంకిత మిచ్చా. అది విన్నానికైనా వారికి దయరాదా అనుకుంటే కొన్ని నెలలైనా రాలా. అప్పటికి లాభం లే దనుకుని సెలవు పుచ్చుకుని వెళ్దాం అనుకుంటుండగా బదిహేన్రోజులు జ్వర మొచ్చి అది ప్రబలి వ్యాధి గ్రస్తుణ్ణై యీ లోకంతో సంబంధం వదిలింది.

నే : అయితే తమ జబ్బు కా విషయం కారణమా?

తి : అంతవరకు లేదుగాని, యేమిరా మా ప్రభు కుమార్తె కిట్లా వచ్చెనే అన్న చీకుమటుకు మనస్సులో ప్రవేశించింది.

నే : చిత్తం పాపం! తమ రంటే ఆస్థానంలో కవు లందరికి యిష్టమేనాండి?

ధూ : వీ రంటే జగత్తంతకూ యిష్టం. ఒకర్ని వీరు పల్లెత్తుమా టని యెరగరు. ఒకరు వీర్న నెరగరు. ఇంత సర్వసములు మా ఆస్థానంలో లేరు.

నే : కారణం?

ధూ : శీలం. ఈయనగారు నిగర్వశిరోమణి. తాతా, ముద్దు లొలికే కవిత్వం చెబ్తారంటే ‘నాయనా దాన్లో నే ముందోయ్. ఆ దేవి అట్లా పలికిస్తుం’ దనేవారు.

నే : రాయలవారికి వీరంటే అభిమానమేనా అండి?

ధూ : అభిమాన మేమిటి! రహస్య పర్యటనకై ఆ వైపులకు వెళ్లినపుడు అతడు వీర్ని చూడందే వెళ్లేవాడు కాదు.

నే : భట్టుమూర్తి వీరంటే యెట్లా గుండేవాడండి?

తి : న న్నెప్పుడూ అత డేమీ అనలా. ఏమిటో, చిన్నతనపు కొంటెతన ముండే దతనిదగ్గర.

నే : రామకృష్ణుడో?

తి : (ముసిముసినవ్వులు నవ్వుతూ) వా డొ జగకొంటె. అవ్వను బట్టరా వసంత మన్నట్లు నన్నప్పు డపు డాటలు పెట్టించేవాడు వేళాపాళ లేకుండా.

ధూ : దానికి దగ్గ ప్రహరణా ల్తగుల్తుండేవి.

నే : చిత్తం, మేము చెప్పకుంటుంటాం!

తి : ఏమిటో, పోనిస్తురూ, చిన్నతనం!

నే : ఒక్కమా టడుగుతా; నిద్దరూ దాచుకోకుండా చెప్పండి.

ధూ : అడుగు? దాచుకోవడ మెందుకూ?

నే : నిజంగా పెద్దనగారి కవిత్వాన్నిగురించి మీ అభిప్రాయ మేమి?

ధూ : ఇదా, ఇందా కట్లా గన్నామనా! ఆ సందర్భంలో నట్లాగన్నామ్. అయినా బిరుదులెందు కన్నాంగాని, ఆయ నొకమాట మాట్లాడినా ఒక పద్యం కూర్చినా అద్భుతంగా వుండేది. వారి రచన్లో ఒక మాట దీసి మరొకమాట బెట్టడానికి వీలుండదు. ఆయ నుపన్యసిస్తే వింజమా కిర్ణాట్లుండేవి. అంత గంభీరప్రజ్ఞావంతుడికి బిరుదెందుకూ? కవి అనే బిరుదు చాలదూ, ఊకుబోక చేసే పనికాని.

నే : చిత్తం. నన్నయ్యగారికి మల్లేనే అన్నారే!

(21-వ పేజీ చూడుడు)





సులువైన యీ చిన్నమార్గాన్ని అనుసరిస్తే జీవశక్తి, శరీరశోభ, సౌందర్యము, మొదలగు నవన్నీ మీ సొమ్మే. కేవలము వనస్పతి సంబంధమైన యీ ‘బైల్‌బీన్సు’ విరేచనమందును విడువకుండా పుచ్చుకుంటే, నిత్యసుఖవిరేచనం, మంచి జీర్ణాశయం, స్వచ్ఛమైన రక్తస్రావం వల్ల యేర్పడు లోపలి ఆరోగ్యము పెంపొందును.

కోల్పోయిన శక్తిని సంపాదించుటకు, ఆరోగ్యాన్ని, ఆకార సౌష్ఠవాన్ని, కాపాడుకొనుటకు మీకు కావలసింది ‘బైలుబీన్సు’ అని ఎల్లప్పుడు జ్ఞాపకముంచుకొనుడు.




కేవలము వనస్పతి సంబంధమయిన

బైల్ బీన్సు

BILE BEANS

ప్రతిరోజు పడుకొనబోయేముందు సేవించుము.

ఏజంట్లు: దాదా అండ్ కంపెనీ, నైనియప్పనాయక్ వీధి, పి.టి. మద్రాసు.

## పట్టభద్రులకు హితవు

(5 వ పేజీ తరువాయి)

సోదరమానవులయెడలను, మీ ప్రభుత్వము యెడలను కూడా లోకసంగ్రహార్థమై నిర్వర్తించవలసిన ధర్మములు కూడా కలవు. ప్రభుత్వమువారు విద్యాశాల లేర్పరచి మీకు యీ విద్యాశిక్షణ మొసంగినందుకు, మీ ఋణమును కొంత ప్రభుత్వానికి మీ దేశానికి తిరిగి తీర్చుకోవాలి. ఇది మీకందరికి సుసాధ్యమైన పనియే గాని అసాధ్యమైనది కాదు.

మీరు మీ పౌరధర్మములను బాగా గ్రహించాలి. పౌరులకుగల హక్కు-స్వాతంత్ర్యములే సర్వసామాన్యంగా అందరికి స్ఫురిస్తూ ఉంటాయి. కాని, పౌరధర్మములో కొన్ని విధులు బాధ్యతలుకూడా ఉన్నవని గ్రహించాలి. ఈ పౌరబాధ్యతలను నిర్వర్తించినప్పుడే పౌరస్వామ్యములను అనుభవించుటకు యోగ్యత యేర్పడును. తనదేశక్షేమానికిన్ని తనదేశీయుల క్షేమానికిన్ని కించిత్తయినాతోడ్పడి కృషిచేయనివాడు తన జీవితసౌఖ్యం కొరకున్నూ తన కుటుంబ జీవితసౌఖ్యం కొరకున్నూ కావలసిన సౌకర్యములకై ఆందోళన చేస్తూ ఉండేయెడల అట్టివాడు గౌరవింపదగిన పౌరుడు కానేరడు.

ఈజన్మంలో మీరు పౌరధర్మమును ఏరీతిగా నిర్వర్తించవచ్చునో కొంచెం వివరిస్తాను.

మీరు శాసనసభలలో మెంబర్లు కావచ్చు; లేదా జిల్లాబోర్డులందును, మ్యునిసిపాలిటీలయందును సభ్యులు కావచ్చును. రెడ్ క్రాస్ సొసైటీలోను పేదసాదలకు సహాయంచేసే సంఘములలోను చేరి పనిచేయవచ్చును. లేదా వాలంటీరు సంఘములోను దేశసేవకదళములలోను చేరి పరోపకార సేవచేయవచ్చును. ఏదో విధంగా మీరు కేవలం స్వలాభకాంక్షులుగా ఉండక పరోపకార బుద్ధిని అలవాటుచేసుకోవాలి. ఇటువంటి పనులు చేయడానికి మీకు వ్యవధిలేదని సాకుచెప్పవద్దు. మనకందరకు అనేకరూపములుగా శక్తిసామర్థ్యాలు భగవంతుడు ఇచ్చాడు. ఎవరికి సాధ్యమైన రీతిగా వారు పరోపకారసేవ యథాశక్తిగా చేయవచ్చు.

మనదేశంలోని ప్రజాజీవితమందు న్యాయంగా సక్రమంగా ప్రవర్తించడం తగ్గిపోతోంది. లంచాలు పుచ్చుకోనడం, పన్నులు ఎగకొట్టడం, బ్లాకుమార్కెటు వ్యాపారంచేయడం ఇటువంటి అక్రమ వ్యాపారం అన్యాయం ఎక్కువగా ఉంది. ప్రభుత్వమంత్రులు ఎంత ప్రయత్నించినా, అధికారులు ఎంత పాటుపడుసా, ఈదుర్వృత్తిని రూపుమాపలేరు. ప్రజలలోనే సద్బుద్ధి కలగాలి. విద్యావంతులైన మీవంటివారు ప్రజలకు మార్గదర్శకులు కావాలి. పట్టభద్రుడైన ప్రతివాడును యిటువంటి అక్రమ ప్రవర్తనలోనికి దిగనని శపథం చేసి న్యాయంగా నిలవబడితేచాలు.

ఇటువంటి అక్రమ వ్యాపారం జరుగుచున్న సందర్భములను వెంటనే పట్టి యివ్వవలెను. అలా మీరు ప్రవర్తిస్తే కొద్ది సంవత్సరాలలోనే యీ దుష్ప్రవర్తన చాలావరకు తగ్గిపోతుంది. కనుక ఇట్టి సంస్కారము సంఘంలో కలుగజేయవలసిన బాధ్యత విద్యావంతులైన మీదై యున్నది.

దేశంలో ప్రజాశాంతి భద్రతలను కాపాడవలసిన బాధ్యత కూడా ముఖ్యమైన పౌరధర్మము. సాధారణ పరిస్థితులలో పోలీసువారు అల్లరులను అణచివేయగలరు. అల్లరులు మరింత హెచ్చినయెడల సైనిక పటాలములు రావలసి వుంటుంది. పోలీసులైనను, సైనికులైనను ఏదో ఒక ప్రాంతంలోనే అల్లరులను అణచివేయగలరు. కాని, ఏకకాలమందే సర్వవ్యాపకముగా తను బలమును ప్రయోగింపజాలరు. ప్రజల ప్రాణమాన ధనరక్షణకై ప్రజలే సమష్టిగా బాధ్యతవహించాలి. "ప్రజలు" అంటే విద్యాధికులైన పెద్దలే అని నా అర్థము. విద్యాధికులైన నాయకులు ఎట్లా ప్రబోధిస్తే సామాన్య చిల్లరజనం అలాచేస్తుంది. ఇటువంటి ప్రజాశాంతిరక్షణ బాధ్యతను విద్యాధికులు వహింపక పోయినట్లయితే, అల్లరులు జరిగినందుకు వారినే నిందించవలసియుంటుంది. ఎక్కడ అల్లరులు జరిగినా సరే, నేను ఆప్రాంతంలోని విద్యాధికులను పెద్దలను అందుకు బాధ్యులుగా నిందిస్తు ఉంటాను.

మీరు చదివిన చదువువల్ల మీకు సహనము అనేది కలుగని యెడల మీ చదువు వ్యర్థమని చెప్పవలసిందే. మనరాష్ట్రంలో, మనదేశంలో అనేక మతాలవారు, అనేక భాషలవారు అనేక పార్టీలవారు నివసిస్తున్నారు. వీరిలో అధిక సంఖ్యాకపక్షంగా వున్నవారు కలరు. అల్ప సంఖ్యాక పక్షంగా వున్నవారు కలరు. అట్టి అల్పసంఖ్యాకవర్గముల యెడల సహనముతో ప్రవర్తించాలి. సహనమే కాదు. వారి యెడల మనము దాక్షిణ్యం కూడా చూపించాలి. పరసహనం లేకుండా ప్రవర్తిస్తే మనము అనాగరికులమైన అడివిమనుష్యులతో సమానం. అల్పసంఖ్యాకవర్గముల యెడల మనము చూపెడి సహనమునుబట్టియే మానవనాగరికత నిర్ణయమగుచుండును." నోటిమాటగా అల్పవర్గములకు రక్షణ ఉండవలెనని చెప్పుచున్నామే గాని క్రియలో చూపించడంలేదు. యువకులైన మీరు మార్గదర్శకులై సరిసమానభావం చూపవలెనని నొక్కివక్కాణించుచున్నాను. ఈ విషయములో మీకు భయప్రమాదములు రావచ్చును కాని, అల్పసంఖ్యాక వర్గముల యెడల దాక్షిణ్యమును ఎక్కువగాచూపుట వల్ల కలిగే ప్రమాదములు చేయడంమంచిది. సంకుచిత స్వపక్షాభిమానములతో నీచంగా ప్రవర్తించవద్దని మీకు మనవిచేయుచున్నాను.

మీరే ప్రజానాయకులు కాదగియున్నారు. మీ మాటలు, మీ చేతలవల్లనే ప్రజా జీవితము మున్ముందు సంస్కరింపబడి నూతనరూపమును దాల్చవలసియున్నది. కనుక మీ ప్రవర్తన మీ గుణశీలమే ప్రజల గుణగతులను మార్పుచేయగలదు,

స్వాతంత్ర్య దినోత్సవమునాడు నేను ప్రకటించియుండిన ఒక సందేశమునుండి యీ క్రింది వాక్యములను ఉదహరించుచున్నాను.

"దేశముయొక్క నైసర్గిక భౌగోళిక పరిస్థితినిబట్టియు, దేశములోని జనసంఖ్యనుబట్టియు, వస్తుసంపదనుబట్టియు ఆ దేశమునకు గణ్యతయును, ప్రాధాన్యమును ఏర్పడునని చాలామంది అభిప్రాయము. కాని ఒక జాతియొక్క విశిష్టత ఆ జాతియొక్క గుణగతులనుబట్టియు ధర్మ నిరతినిబట్టియు ఉంటుంది. అట్టి జాతీయ ఉత్తేజమునుబట్టియే అది పేరు ప్రఖ్యాతులను ప్రతిభను సంపాదించును. దానిని బట్టియే ఆ జాతికి అంతర్జాతీయ సంస్థలలో గౌరవమేర్పడగలదు. భారతదేశంలో ఎటువంటి పరిపాలనా విధానం అమలులో నున్నది? అధర్మంగా పరిపాలింప బడుచున్నదా? ధర్మబద్ధంగా పరిపాలింపబడు చున్నదా? ఆ విషయమును బట్టియే గణ్యత యేర్పడును. కాబట్టి మనము స్వలాభకాంక్షలను విడనాడి దేశక్షేమమే ప్రధానంగా ప్రవర్తించిన యెడల అట్టి ఉత్తమలక్ష్యములతోను, ఆదర్శములతోను కృషి చేసినయెడల అట్టి ఆత్మబల విశ్వాసము మనలో ఉన్నయెడల, మన పురోభివృద్ధిని ఆటంకపరచ గల్గినది యీ మహిలో నహియని చెప్పవచ్చును. మనము యీ రీతిగా కృషి చేయవలెనే గాని కేకలువేస్తూ నినాదాలు చేయడంవల్ల ప్రయోజనం లేదు.

మీరు ఉత్సాహంతో, ఆత్మ విశ్వాసముతో ధైర్యంగా ఉత్తమలక్ష్యములను సాధించుటకు కృషిచేయండి - ఆగస్టు 15 తేది నుండి ఇంతవరకు ఉత్తర దేశంలో సంభవించుచున్న పరిస్థితులు చాలాదారుణమైనవి. ఇంకాముందున్న కాలము మరింత దారుణముగా ఉండవచ్చును. ఆర్థికంగా, రాజకీయంగా, అనేక విధాలుగా తీవ్ర పరిస్థితు లేర్పడ వచ్చును. కాని యీ దేశ సమస్యల నన్నింటిని పరిష్కరించుటకు మీరు నిరుత్సాహము చెందక మనో నిబ్బరంతో పని చెయ్యాలి. మీరందరు పడుచువాళ్ళు-మీకు జవసత్త్వలు, ధైర్య సాహసాలు, ఉత్సాహం సహజంగా ఉండగలదు.

కనుక యీ కష్టకాలంలో మీ దేశానికి మీరు సేవచేయవలెననే ఆసక్తితో మీ శక్తి సామర్థ్యములను వినియోగించవలెనని కోరుచున్నాను.

## తిమ్మన్న, ధూర్జటి

(16 వ పేజీ తరువాయి)

ధూ : ఆయనకన్నా తెలిసినవారెవరు ? బిరుదుల పిచ్చకు మీ కాలాన్ని చెప్పి మరొక కాలాన్ని చెప్పాలి.

నే : జయంతుల విషయాన్ని గురించి మీ రే మనుకుంటారు తాతగారూ ?

ధూ : మే మనుకుంటే మీకేం ? ఏమన్నా అనుకుంటూ మనుకుంటే యెట్లాగో ఒకట్లా మా మతాల్ని తేల్చుకునే వ్యవహరించేవారు. అట్లాగాకుండా అదే పనిగా సాగించేటప్పుడూ మా మతాలెందుకూ? మా పుణ్యమా అని మా అందరి మరణకాలాలు మీకు తెలీలేదుగాని, తెలిస్తేనా మేమంతా ప్రతిసంవత్సరం పుట్టలేక చచ్చేవాండ్లం మళ్ళీ.

నే : ఒకసారి చచ్చిందికాకనా ! (తిమ్మనతో) తమరేం సెల విచ్చారుకారు.

తి : నే నేమన్నా నాయనా ! మనుష్యమాత్రుల్నిట్లా గౌరవించడం వెర్రని మా మతం. అది యే అవతారపురుషుడైన శ్రీరామమూర్తికో, కృష్ణమూర్తికో చెల్లుతుందికాని, కేవలం కవిత్వం చెప్పినవాడికి, సంగీతం పాడినవాడికి మొదలైనవాండ్లకు కెందుకోయ్. అట్లాగైతే వ్యాస వాల్మీకి కాళిదాసాదులకుగూడా యేదో చిహ్నలుగా తిథుల నేర్పర్చి ఆరంభించకపొయ్యారా? ఏమిటో మా కివన్నీ అర్థంకావు.

నే : నందనవన మెట్లాగుంటుందండీ ?

ధూ : ఒకటెట్లా వుండేది వర్ణించడానికి! భూలోకంలో నమరినసూత్రం తెలిసిందాన్ని నుండి తెలీనిదాన్ని వర్ణించడం. నందనవనమట్లాటిది మనకు లేనప్పు డెట్లా వర్ణించడం ? అథవా మా యెరుక ననుసరించి చెప్దామా అంటే ఒక్కదాన్నే సంతుష్టిపడ వర్ణించలేనప్పుడు మనస్సును మిగతా వాటికెట్లా పట్టిచడం ?! పట్టుబట్టి పట్టిద్దామంటే మనస్సాదానిమీద నాగదాయ్. ఆవరణా న్నెంచితే లోపలి మార్గాల మీదికీ వాటిని తలిస్తే, చెట్లమీదికీ, వాట్నెత్తితే చేమలమీదికి, పొదలమీదికి, జలయంత్రాలమీదికి, అప్సరసలమీదికి ఇట్లా కుప్పిగంతులేసె! దాని కొకటే మార్గం— తగ్గపుణ్యం జేసుకెళ్లి చూడాల్సిందే.

నే : అప్సరసలు మనవాండ్లకు మల్లేనే వుంటారా అండి?

ధూ : (లేస్తూ) తాతగారూ, ఇక వీడు పోకిరితనానికి దిగాడు. అడగదలచుకున్న వడిగాడు. ఇప్పు డప్సరస లెట్లాగుంటా రంటున్నాడు. కాసేపుంటే వాండ్లను గురించి అదెట్లా యిదెట్లా గంటాడు. దాన్ని తీర్చామా యింకా యింకా సంకటంగా అడుగుతాడు. నాయనా, యీ లోకంలో నన్నన్నినాళ్లు మంచి విషయా ల్నూహించుకుని వర్ణించి నోరూరిపోయాం. ఇప్పుడైనా మమ్మ ల్ననుభవించనీ ఆవర్ణను చేసేటప్పుడు తోచిన వూహాపోహాల్ని. మననంతో వచ్చే అనుభవం తగిన సంతుష్టి నీయదు. మరచిపోయినా తాతగారోయ్! ఈనాడింద్ర సభలో నాట్యకళాప్రశంస. అక్కడికంతా చేర్తారు; అన్ని ఘణుతుల నాట్యాలు ప్రదర్శిస్తారు దేవకాంతలు. వెళ్లిచూద్దాం, రండి.

నే : అదృష్టవంతులు: మీ కట్లాటి వాట్ని చూచే యోగం లేదుకదా.

ధూ : లేకేం? కొంచెమాగు, నీవు చూద్దువ్‌గాని.

నే : మరే యెక్కడి మాట లెండి.

(ధూర్జటి, తిమ్మన నిష్క్రమణ)

నే : ఆహా మహానుభావులు! అయితే, వీరి ప్రతిభలకు దగ్గ వ్యాపకం లేకపోయింది. లేకపోతే యెంతసే పైనాపలికించుందును. (ఆగి) అయ్యయ్యో, యెంతపొరబాటు చేసాం! నిల్చిన గ్రంథాలేనా, యింకా యేమైనా వ్రాసారా అని అడక్కపోతినే ?...ఏం లాభం? మాకు జ్ఞాపకం లేదంటారు. పోనీ అడుగుదామంటే ధూర్జటిగారేమైనా తావిస్తేనా ! అప్సరసల మాటొచ్చేటప్పటి కాయనకు గుబగుబాయ్. తిమ్మన్నగారు వట్టి అమాయకుడు: ఆయనధాటి కాగ లాకవెంటబాయ్. ఈసారిట్లాకాదు. ముగ్గుర్ని పిల్చి చూస్తా. (నిష్క్రమణ)



ప్రతి తల్లియును ఉడ్‌వర్డ్స్ గ్రైప్‌వాటరు యొక్క శ్రేష్ఠమైన గుణమును ఎరుగుదురు అది బిడ్డలను కాపాడుచున్నది

WOODWARD'S GRIPE WATER

keeps baby well

"పాములతో పోరాడు" గుర్తుగలదే అసలైన వుడ్‌వర్డ్సు గ్రైప్ వాటర్. కాబట్టి తమ బిడ్డల క్షేమం కొరకై తల్లులు దీనిని బాగా గమనించవలెను.

I-WW108-111 TEL W. WOODWARD LTD, LONDON, ENGLAND